### ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024

# ప్రదానోత్సవ కార్యక్రమం

◆ ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో..





**ఖమ్మం, 11 అక్టోబర్ (నవభూమి):** నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమవంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు.. అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్. ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి- లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుంది. జీ తెలుగు సీరియల్ జంటలతో సాగే మ్యూజికల్ డాన్స్ వార్లో సరిగమప సింగర్స్ పోటాపోటీ ప్రదర్శన ఆకట్టుకుంటుంది. అంతేకాదు, ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో చోటు దక్కించుకున్న సందర్భంగా డ్రామా జూనియర్స్ చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుంది. యాక్షన్ ప్రియుల కోసం లైవ్లో గగన్ రౌడీలతో చేసే ఫైట్ సీక్వెన్స్ ఆసక్తికరంగా సాగుతుంది. డాన్స్ కాంపిటీషన్లో భాగంగా జూనియర్లు రెట్రో ప్రదర్శన ఇవ్వగా, సీనియర్లు ట్రెండింగ్ పాటలకు డాన్స్ చేసి అలరిస్తారు. రామలక్ష్మి %ం% శౌర్య, ఆద్య %ం% శ్రీను, రూప %ం% రాజు, శ్రీకర్ %ం% అవని జంటలు వేదికపై చేసే సందడి సరదాగా సాగుతుంది. సీనియర్ నటీమణులు అన్నపూర్ణమ్మ, వై.విజయ సీరియల్ కోడళ్లతో చేసే సంభాషణ కడుపుబ్బా నవ్విస్తుంది. అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో మీ అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 కార్యక్రమాన్ని మిస్ కాకుండా చూసేయండి.



## యంగ్ ఇండియా లక్ష్యం ప్రపంచ స్థాయిలో తెలంగాణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

2

# నవభూమి

## జిల్లా అనుబంధం

12 ,అక్టోబర్,2024 శనివారం పేజీలు :10

www.epaper.navabhoomi.in


### మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల

# సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

◆ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికై కృషి చేస్తానని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మిషన్ భగీరథకు నూతనంగా ఏర్పడిన ఐఎన్టియుసి కార్మిక విభాగం కార్మికులు శుక్రవారం పాత పాల్వంచలో గల కొత్వాల స్వగృహానికి వెళ్లి తమ సమస్యలను అయన దృష్టికి తీసుకొని వెళ్లారు. అనంతరం కొత్వాలను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కంపెనీలు కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ లు కట్టేల చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కలిగేలా కంపెనీలు సహకరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారికి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మిషన్ భగీరథ ఐఎన్టియుసి విభాగం జిల్లా అధ్యక్షులు పి సుమన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం చంద్రశేఖర్, పాండురంగారావు, డి ప్రభాకర్, టి అనిల్ కుమార్, అక్బర్, యు సాయి ప్రసాద్, డి శాంతన్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, యర్రంశెట్టి మధు, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దానిమేలు, నాగరాజు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వరుని ఆలయంలో ఘనంగా

# మహాపూర్ణాహుతి వేడుకలు



4

## యంగ్ ఇండియా లక్ష్యం ప్రపంచ స్థాయిలో తెలంగాణ విద్యార్థులు

# అన్ని రంగాల్లో ముందంజలో ఉండలి

- ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో స్కూల్ నిర్మాణం
- కుల,మత వర్గాంతరాలు లేని విద్యాలయం
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణాలు పూర్తి





**బోనకల్, నవభూమి, అక్టోబర్ 11:** తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి మానవ వనరులుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో సుమారు 25 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...... లక్ష్మీపురం గ్రామం నుంచి తెలుగు ప్రజలందరికీ విజయదశమి/దసరాపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి నుంచి ప్రారంభించే మంచి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, నేడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాలను సమూలంగా మార్చగలిగే విద్యా వ్యవస్థకు అధికంగా నిధులు కేటాయించాలని, ప్రపంచంతో పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన సిలబస్, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ప్రపంచానికి మానవ వనరులను అందించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రారంభించామని అన్నారు. సమాజాన్ని ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వంటి కులాలకు మతాల పేరుతో విడదీయకుండా ఉమ్మడి కుటుంబంలా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు ఆలోచన వచ్చినప్పుడు, ఇది సాధ్యమేనా అని నవ్వుల పాలు అంశంగా ప్రతిపక్షాలు భావించాయని, తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని బడ్జెట్లోనే స్పష్టంగా చెప్పిందని అన్నారు. విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ రెసిడెన్షియల్ పాఠశాలలకు గత సంవత్సరం కేటాయించింది కేవలం 73 కోట్లు మాత్రమేనని, ప్రజా ప్రభుత్వం 5 వేల కోట్లు కేటాయించినప్పుడు ఇది అవుతుందా అని ఎగతాళి చేశారని, సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే చేసే పని మంచిదైతే సాధ్యం కానిది ఏది లేదని, 5 వేల కోట్ల రూపాయలు ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలకు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నేడు దసరా సందర్భంగా ఒకే రోజు 28 పాఠశాలలకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించు కున్నామని, అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించిన పాఠశాలలకు మొదటి విడతగా మంజూరు చేశామని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గంలోని లక్ష్మీ పురంలో తాను, రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులందరూ తమ తమ నియోజక వర్గాలలో నేడు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ పాఠశాలలు పూర్తి చేసి పిల్లలు వీటిలో చదువుకునేలా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఈ పాఠశాలలు ఎలా ఉండాలి అనే అంశంపై ముఖ్యమంత్రి, తాను మూడు నెలలుగా కసరత్తు చేస్తున్నామని, ఏ స్థాయిలో ఉండాలి, ఎటువంటి సౌకర్యాలు ఉండాలి, విద్యార్థులకు ఏం నేర్పాలి, విద్యతో పాటు క్రీడలలో నైపుణ్యం కల్పించడం మొదలగు అంశాలు విపులంగా చర్చించామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు ఈ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలకు పొందుపరిచిన తర్వాతనే భూమి పూజ చేస్తున్నామని అన్నారు.లక్ష్మీపురంలో స్థానిక పరిస్థితులు, స్థలం వివరాలు, గాలిలో తేమ, గాలి ప్రవాహం వంటి అనేక అంశాలను స్టడీ చేసి సాంకేతికంగా డిజైన్ తయారు చేసామని తెలిపారు. విద్య అంటే కేవలం పాఠాలు చెప్పడం, పాఠ్యాంశాలు తెలుసుకోవడం మాత్రమే కాదని, విద్య మనల్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమని అన్నారు. ప్రపంచ విద్యావేత్తలు చెప్పిన విధంగా విద్య అంతిమ లక్ష్యం విముక్తి అని, ప్రపంచంలోనే అనేక అణగారిన పరిస్థితులకు పరిష్కారం, సమాంతరాలను తగ్గించేందుకు విద్య ద్వారా మాత్రమే సాధించ వచ్చని అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో అన్ని వర్గాల వారికి అడ్మిషన్స్ ఇస్తామని, అందరికీ కామన్ క్రీడా ప్రాంగణాలు, ల్యాబ్, డైనింగ్ హాల్స్, వినోదం కోసం పనికి వచ్చే ఓపెన్ థియేటర్, క్రీడల కోసం క్రికెట్, ఫుట్ బాల్ స్టేడియం వంటి సౌకర్యాలు ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో ఇది కోల్పోయా మనే భావం చిన్న పిల్లల మనసులో పోకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కరెంట్, కిటికీ, ఫర్నీచర్ తలుపులు వంటి కనీస అవసరాలు తీర్చలేదని, 1100 కోట్లు కేటాయించి, గ్రామాల్లో డ్వాక్రా మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వాటిని బాగు చేశామని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించామని అన్నారు. విద్యా శాఖపై సంపూర్ణంగా రివ్యూ చేసి 21,419 ఉపాధ్యాయులకు ఒకేసారి పదోన్నతులు కల్పించామని, దీని ద్వారా వారిలో విశ్వాసం పెంచామని, 34 వేల పైగా టీచర్లను పారదర్శకంగా బదిలీ చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కారం చేస్తూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు మూసివేస్తారని అనుమానం ఉందని, పక్కా భవనాలు ఉన్న ఏ రెసిడెన్షియల్ స్కూల్ మూసి వేయడం జరగదని, కొత్తగా నిర్మించే పాఠశాలలకు భవన నిర్మాణం చేసి స్టాఫ్ కేటాయిస్తామని అన్నారు. కళ్యాణ మండపం, చిన్న, చిన్న షెడ్లలో ఉన్న పాఠశాల విద్యార్థులను ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల్లో భాగస్వామ్యం చేస్తామని అన్నారు. లక్ష్మీపురం చుట్టు పక్కల గ్రామాలు సమాజంలోని రుగ్మతులపై పోరాటం చేశారని, స్వాతంత్ర్య పోరాటం, సాయుధ రైతాంగ పోరాటం పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి ప్రజల కోసం పోరాడిన మహనీయులు పుట్టిన గ్రామాలుగా వీటిని గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. అటువంటి మహనీయుల త్యాగాలు వృధా పోవద్దని, ఆ మహనీయులు నవ సమాజ నిర్మాణం కోసం పని చేశారని అన్నారు. సంపద సృష్టించి పేదల అభ్యున్నతికి ఖర్చు చేస్తామని, ప్రతి ఒక్కరూ ఎదగాలని, అన్ని వర్గాల ప్రజలు ఎదిగేందుకు కావలసిన నిర్ణయాలు తీసుకుంటామని, వీటిని అడ్డుకునేందుకు కొంతమంది విష ప్రయత్నం చేస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేసి ముందుకు పోదామని, అడ్డంకులకు భయపడి అభివృద్ధి ఆపుతామని ఎవరైనా అనుకుంటే పొరపాటు అని అన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, తాను 7 కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని, తాను పడిన ఇబ్బందులు ఎవరు పడవద్దనే సంకల్పంతో, ప్రతి తల్లి కోరికలను దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను పరిశీలించేందుకు అనేక మంది వస్తారని, వారి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పాతర్లపాడు నుంచి గోవిందాపురం 6 కి.మి. రోడ్డు 20 కోట్లతో, రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం 6.8 కోట్లతో, లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్డు మంజూరు చేశామని అన్నారు. మాకు భేషజాలు, శషభిషలు లేవని, ప్రజలకు మంచి జరిగే ఏ విషయం పైనైనా సలహాలు అందిస్తే తప్పనిసరిగా పాటిస్తామని అన్నారు. మన రాష్ట్రం ప్రగతి శీలగా ఉండాలని కోరుకునే మేధావులు, విద్యా వంతులు ఈ పాఠశాలలను మెరుగ్గా నిర్వహించేందుకు సలహాలు సూచనలు అందించాలని ఉపముఖ్యమంత్రి కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.... రెండు నెలల క్రితం ఉప ముఖ్యమంత్రి రివ్యూ సమావేశం నిర్వహించి ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని విద్యార్థులలో ఎలా పెంచాలని చర్చించారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పనలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాత్ర కీలకమైందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన వస్తువులతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. విద్యార్థులు చాలా మంది హైదరాబాద్ కు చదువు కునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలలు నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు. మనం నిర్మించే పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ఏ కులం, ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు ఒకే చోట విద్య అభ్యసిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డిఇఓ సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ సినిమా హాల్ సెంటర్లో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి: డిప్యూటీ సీఎంకి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు**



**బోనకల్, నవభూమి, అక్టోబర్ 11:** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా వచ్చి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ...... ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. బహిరంగ సభ అనంతరం డిప్యూటీ సీఎంకి బోనకల్ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు. బోనకల్ థియేటర్ సెంటర్లో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండుటవలన తరచూ ప్రయాణికులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుటమే కాకుండా ఇటీవల ఇద్దరు వ్యక్తులు మరణించారని కావున ఆ ప్రదేశంలో రింగు ఏర్పాటు చేయాలని, అలాగే బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు నారపోగు జాన్ సైమన్, చేబ్రోలు రవి తదితరులు ఉన్నారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు



**టేకులపల్లి అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా టేకులపల్లిలోని బ్రహ్మంగారి వీధిలో కొలువుదీరిన దుర్గామాత మండపం వద్ద శుక్రవారం పురోహితులు మంతోజు పవన్ ఆచార్యులు వేదమంత్రాల నడుమ నిర్వహించిన మహా చండీయాగంలో పలువురు దంపతులు పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆళ్లపల్లి డాక్టర్‌కు ప్రమోషన్

**ఆళ్లపల్లి అక్టోబర్11నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి ప్రాథమిక వైద్యశాలలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంఘమిత్ర ని మండల వైద్యాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మండల వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా 108 సిబ్బంది ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది సునీల్ కుమార్, బబుల్, ప్రేమలత, భాగమ్మ తదితరులు పాల్గొన్నారు



## దసరా పండుగ తెలంగాణా

# సంస్కృతికి ప్రతిభింభం

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ప్రకృతిని కాపాడుకునే భాధ్యతను గుర్తు చేసే పండుగే బతుకమ్మ
- మహిళలు సంతోషంగా ఉంటేనే దేశం షుబిక్షంగా ఉంటుంది
- మహిళలతో ఆడి, పాడిన ఎమ్మెల్యే







**పాల్వంచ అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** దసరా పండుగ తెలంగాణా సంస్కృతికి ప్రతిభింభమని, ప్రకృతిని కాపాడుకునే భాధ్యతను గుర్తు చేసే పండుగ బతుకమ్మని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం రాత్రి పాల్వంచ పట్టణ ప్రాంతాల్లో, పలు బస్తీల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఆడి పాడి ఉత్సహపర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా తెలంగాణ సాంస్కృతికి ప్రతిభింబమని, దేశంలో, ప్రపంచ దేశాల్లో స్థిరపడిన తెలంగాణా కుటుంబాలు గుణంగా జరుపుకునే పండుగ అని అన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే దేశం షుబిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందన్నారు. అందరూ బాగుండాలని మహిళలు కోరుకునే పండుగ బతుకమ్మ పండుగని కూనంనేని సాంబశివరావు అన్నారు. అనాదిగా వస్తున్న ఈ పండుగను గతంలో హైజాక్ చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ డాకా నాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చందగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, నునవత్ గోవింద్, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, రంజిత్, అజయ్, రవి, వెంకన్న, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు. అందరూ బాగుండాలని మహిళలు కోరుకునే పండుగ బతుకమ్మ పండుగని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం పాల్వంచ పట్టణ ప్రంతాల్లోని పలు బస్తీల్ల్ జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఆడి పాడి ఉత్సహపర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా తెలంగాణ సాంస్కృతికి ప్రతిభింబమని, దేశంలో, ప్రపంచదేశాల్లో స్థిరపడిన తెలంగాణా కుటుంబాలు గుణంగా జరుపుకునే పండుగ అని అన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే దేశం షుబిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందన్నారు. అనాదిగా వస్తున్న ఈ పండుగను గతంలో హైజాక్ చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ డాకా నాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చందగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, నునవత్ గోవింద్, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, రంజిత్, అజయ్, రవి, వెంకన్న, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు వంటసామాగ్రి పంపిణీ

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 11:** ఇటీవల మున్నేరు ముంపుకు గురై, ఈనాటికీ కోలుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న, ఆటో కార్మికులకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం వంట సామాగ్రి, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ మున్నేరు ముంపునకు గురైన వారు ఇంకా కోలుకోలేని స్థితిలో ఉన్నారని, వారిని తక్షణమే గుర్తించి వారికి, యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేసి వారిని ఆదుకోవాలన్నారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించి బాధితుల్ని ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూరి విష్ణు, వసుమర్తి జనార్ధను, వల్లపు వెంకన్న, గుర్రం నాగేందర్, పాపని, నాగ, పాపని వెంకటేశ్వరులు, మారుతి శేషు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు బోనస్



**గుండాల అక్టోబర్11 నవభూమి:** సింగరేణి కంపెనీ కి వచ్చిన లాభాలు లో కార్మికులకు బోనస్ క్రింద ప్రతి కార్మికుడికి రూ.5000 ఖాతాలో జమ చేశారు. దీనితో కార్మికులు దసరా పండగ వేళ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బట్టి విక్రమార్క కి పాలాభిషేకం చేశారు. గుండాల లో 30 మంది సింగరేణి కార్మికులు పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బోస్, పుష్ప రాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొంబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో కృషి చేసి ప్రభుత్వ ఉద్యోగ కలను సాకారం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### ఉన్నత చదువు భవిష్యత్తుకు దారిచూపుతుంది

### ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వీసంశెట్టి వివేక అభినందనీయురాలు

### ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

**పాల్వంచ అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** పట్టుదలతో కృషి చేసి, ప్రభుత్వ ఉద్యోగ కలను సాకారం చేసుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఓపెన్ క్యాటగిరిలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించిన పాల్వంచ పట్టణానికి చెందిన వీసంశెట్టి వివేక ను శుక్రవారం కూనంనేని అభినందించారు. పదుల సంఖ్యలో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగటానికి ఉపాధ్యాయులు బోధనే దోహదపడుతుందని, అలాంటి వృత్తిలో ఉద్యోగం సాధించిన వివేక ఉత్తమ, ఆదర్శ ఉపాధ్యాయురాలుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఉన్నత చదువులు భవిష్యత్తుకు దారి చూపుతాయని, చదువులు కేవలం డిగ్రీ పట్టాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ కొలువులు సాధించేందుకు ప్రణాళికబద్ధంగా అడుగులు వేసి ఉద్యోగం సాధించి కుటుంబానికి, సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత నేటి తరం యువత మీద ఉందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, వివేక తల్లితండ్రులు సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వీ పద్మజ, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డి సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, రంజిత్, లాల్ పాషా, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.





### వెంకటేశ్వరుని ఆలయంలో ఘనంగా

# మహాపూర్ణాహుతి వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 10 :** తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన జమలాపురం స్వయంభు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆశ్వీజ శుద్ధ నవమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చండీ హెూమం ముగింపు, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా నిర్వహించారు.శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవము లలో భాగంగా శుక్రవారం 9వ రోజు ఉదయం 5 గంటల నుండి స్వామి వారికి అమ్మవార్లకు నిత్య పూజ కార్యక్రమములు, ప్రత్యేక పూజలు,హెూమ ములు,గోపూజలు నిర్వహించారు.అమ్మవారి ని మహిషాసుర మర్దని అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.ఉదయం 10 గంటల నుండి సామూహిక చండీహెూమం ముగింపు కార్యక్రమముఅనంతరంమహా పూర్ణాహుతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.పద్మావతి దేవి ఆలయంలో అమ్మవారికి అర్చకులు మార్తి రఘురామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.స్వామి వారి అన్నదాన సత్రంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సుమారు 300 మంది స్వామి వారి అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి,ఆలయ పర్యవేక్షకులు కే విజయ కుమారి,ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ దంపతులు,రాజీవ్ శర్మ,వెంకటరమణ, సుదర్శనశాస్త్రి,రఘు రామకృష్ణ శాస్త్రి,చక్రధర్, శ్రీనివాస్,ఆలయ సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మమాట్లాడుతూ శనివారం విజయదశమి సందర్భంగా అమ్మవారిని





రాజరాజేశ్వరి దేవి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని స్వామివారి,అమ్మవారి అనుగ్రహంపొందాలన్నారు.

### విజయదశమిన త్రివర్ణ

# పతాకావిష్కరణకు సర్వం సిద్ధం

**గార్ల నవభూమి అక్టోబర్ 11 జాతీయాత** భావాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటూ అందుకు చిహ్నంగా విజయదశమి పర్వదినం నాడు మహబూబాబాద్ జిల్లా మండల కేంద్రమైన గార్ల లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించటం అనాదిగా ఆనవాయితీ వస్తోంది. ఇందుకు గాను స్థానిక మసీదు సెంటర్ లోని జెండా గద్దె ను సిద్ధం చేశారు. నిజాం నవాబు కాలంలో మసీదు పక్కన పోలీస్ స్టేషన్ ఉండటం దాని వెనుక భాగంలో మైసమ్మ దేవత ప్రతిష్టాపన జరిగి ఉండేది. విజయదశమి రోజు పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ అనంతరం మైసమ్మ వద్ద మేకపోతును బలి చేసిన అనంతరం ఎదురుగా ఉన్న గద్దె కు చేరుకొని నాటి ముస్లిం సాంప్రదాయం ప్రకారం జెండాను నవాబు ఎగురవేసి అక్కడికి సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జమ్మి పూజ కు వెళ్లేవారు. అదే సంప్రదాయాన్ని దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి కొనసాగిస్తున్నారు. నవాబు పాలన కాలంలో పచ్చ జండా ను ఎదురు వేసేవారు. జండా విషయంలో పలుమార్లు ఘర్షణ కూడా జరిగాయి. నవాబు పాలన తర్వాత గార్ల టౌన్ మున్సిపాలిటీగా మార్పు చెందటం, 1952లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు గెలుపొందటం, చైర్మన్ గా మాటేటి కిషన్ రావు ఎన్నికయ్యారు. నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. మసీదు సెంటర్ లోని జెండా గద్దెపై పతాకాన్ని ఎగరవేసే విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య ఘర్షణలు జరిగాయి. దీంతో నాటి టౌన్ మున్సిపాలిటీ సభ్యులు సమావేశమై దేశభక్తికి చిహ్నం గా జాతీయ జెండా ఎగురవేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో తొలుత 1958లో నాటి చైర్మన్ కిషన్ రావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం గార్ల మున్సిపాలిటీ మేజర్ గ్రామ పంచాయతీ మార్పు చెందటం పంచాయతీ మొదటి పౌరుడు అదే ఆచారాన్ని అమలుపరచుతూ నేటికి కొనసాగిస్తున్నారు. స్థానిక గ్రామ పంచాయితీ నుంచి పతాకాన్ని మేళతాళాలతో గార్ల పురవీధుల్లో ఊరేగించి మసీద్ సెంటర్ వరకు చేర్చి గద్దె పై పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. ఇందుకై గద్దెను సర్వాంగ సుందరంగా తయారు చేశారు.



# అక్కా చెల్లెలు ఆణిముత్యాలు

**ప్రతిభకు అడ్డురాని పేదరికం - అశ్వారావుపేటలో హాట్ టాపిక్**

**టీచర్ ఉద్యోగాలు సాధించిన అక్కా చెల్లెలు**

**ట్యూషన్స్ చెబుతూ ఉపాధ్యాయులుగా ఎదిగిన వైనం**



**అశ్వారావుపేట అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించారు ఆ అక్కాచెల్లెళ్ళు. అక్కాచెల్లెళ్ళు ఇద్దరూ ఒకే సారి టీచర్ ఉద్యోగాలు సాధించి ఆణిముత్యాలు అనిపించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నందమూరి నగర్ కాలనీకి చెందిన గారపాటి వెంకటనారాయణ, జయల ఇద్దరు కుమార్తెలు కావ్య, కవిత లు ఇద్దరూ డీఎస్సీలో ఎస్జిటి ఉద్యోగులుగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరికి నియామక పత్రాలు అందజేసింది. వీరిది నిరుపేద కుటుంబం. వీళ్ళ తండ్రి అయిన గారపాటి వెంకటనారాయణ అశ్వారావుపేటలోని పేపర్ బోర్డులో వర్కర్ గా పనిచేసేవారు. అతను అనారోగ్యం కారణంగా ఇంటి వద్దనే ఉండేవారు. వారి పిల్లలైన కావ్య, కవిత లు స్థానిక వి కే డి వి ఎస్ ఆర్ కళాశాలలో చదువుకుంటూ సాయంత్రం పిల్లలకు ట్యూషన్ చెప్తూ, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ గా, విద్యా వాలంటీర్స్ గా పనిచేశారు. మొదటి నుండి టీచర్ అవ్వాలనే వారి తల్లిదండ్రుల యొక్క కోరికను వారి దృఢ సంకల్పంగా మార్చుకుని ఎంతో కష్టపడి చదివారు. అందుకు ప్రతి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 2024 డీఎస్సీ ఫలితాలలో గారపాటి కావ్య 102వ ర్యాంక్, గారపాటి కవిత 186 అద్భుతమైన ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులయ్యారు. వారు సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, గురువులు, అశ్వారావుపేట మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఊరూ వాడా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**అన్నపురెడ్డిపల్లి అక్టో%శీ%బర్ 11 నవభూమి:** మండలంలోని అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మర్రిగూడెం గ్రామంలో అట్ల గోపాలరావు ఇంటి ఆవరణలో వెలిసి ఉన్న సంతాన ప్రాప్తి దుర్గమాత అమ్మవారి దసర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వారం నాడు వేద పండితులతో మహా చండీ హ్యోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప, భవాని, హనుమాన్ మాలధారణ స్వాములు, మండల ప్రజలు హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





## గిరిజన రైతులకు అండగా నిలిచిన అధికారులకు

# ధన్యవాదాలు తెలిపిన ఊకే రవి

- పోడు భూముల పట్టాల మంజూరుకై కృషిచేసిన ఐఏఎస్ అధికారులు
- నియోజకవర్గంలో పలు గ్రామాల రైతులకు హక్కు పత్రాలు మంజూరు



**ములకలపల్లి అక్టోబర్ 11 నవభూమి:** అశ్వారావుపేట నియోజకవర్గంలో గిరిజన పోడు భూముల రైతుల పక్షాన మొదటి నుంచి పట్టాలు మంజూరు చేయుటకు గిరిజనుల తరుపున కృషిచేసిన ఊకే రవిని అభినందించిన వివిధ శాఖల అధికారులు, గిరిజనులు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలంలో పలు గ్రామాల్లో గుట్టగూడెం, మంగలిగుట్ట చౌటిగూడెం అలాగే దమ్మపేట లోని మొండివరే, దురదపాడు, గండుగులపల్లి అలాగే నియోజకవర్గంలో మరికొంత మందికి ఇంకా 1500 మందికి అటవీ భూముల హక్కులు మంజూరు చేయుటకు అప్పటి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ జడ్ చొంగ్తు మేడం, అలాగే అప్పటి కలెక్టర్ అనుదీప్ ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ పై పలు గ్రామాల గిరిజనులకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నేడు హక్కులు మంజూరు అయ్యాయి అంటే వారి పాత్ర ముఖ్యమని, అలాగే ఆరోజు పైన తెలిపిన వారికి హక్కులు మంజూరు కాలేదు అని, రెండుసార్లు అప్పటి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ గారిని దగ్గరికి వెళ్లి ఆదివాసి సేన నాయకులు ఊకె రవి ఆధ్వర్యంలో కలవగా సానుకూలంగా స్పందించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని హక్కులు మంజూరు చేయాలని కలెక్టర్, ఇతర అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక చొరవ తీసుకొని ఫోన్ చేయడం అలాగే ఆదివాసి సేన నాయకులు ఊకె రవి అక్కడ ఫైల్ ను అధికారుల సమన్వయంతో చట్ట ప్రకారంగా 10 జులై 2023 నాడు డిఎల్సీ జిల్లా స్థాయి కమిటీ అధికారులు కూర్చొని హక్కులు నిర్ధారించి హక్కులు మంజూరు చేయడం జరిగింది. అనేకసార్లు అధికారులు కచ్చితంగా చట్టప్రకారం ఉంటే హక్కులు చేసి పెట్టే బాధ్యత మాది అని చెప్పిన విధంగానే ఈరోజు హక్కులు రావడం జరిగిందని పైన తెలిపిన ప్రతి ఒక్క అధికారికి ఆదివాసి సమాజం తరపున నాయకులు ఊకే రవి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని వారు చేసినటువంటి పని వలన గిరిజనులు ఎప్పటికీ మరిచిపోలేరు అని వారు కొని యాడారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత మంజూరు అయినటువంటి మెమోలు ఇస్తామని చెప్పి ఈరోజు చెప్పిన విధంగానే ఇవ్వడం జరిగిందని, మరొక్కసారి ఆదివాసి సమాజం తరపున ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని వారు తెలిపారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఆదివాసీల కోసం జీతాలు తీసుకొని ఉద్యోగం చేస్తున్నామని వారి ప్రయోజనాల కోసం మాత్రమే ఐటిడిఏ పని చేయాలని ఎవరికి కూడా డబ్బులు ఇవ్వవద్దని అలాంటి వ్యక్తులను మీరు అలవాటు చేయవద్దు అని గతంలో పిఓ గారు సూచించారు అని, వీటిని అడ్డుపెట్టుకొని కొంతమంది అక్రమార్కులు గతం లోనే మంజూరు అయిన హక్కులను, పట్టాలను అడ్డుపెట్టుకొని రేషన్ కార్డు, ఆధార్ కార్డు లింక్ చేస్తామని, సిస్టమ్ లో పని ఉన్నదని ఇంకా రకరకాల కారణాలతోటి ఎకరానికి ఇంత డబ్బులు చొప్పున గతంలో వసూలు చేయడం ప్రారంభించారని, దానిని గమనించిన ఐటీడీఏ పీవో ఇట్టి విషయం మీద సమగ్ర విచారణ చేయాలని కొంతమందిని నిజ నిర్ధారణ కోసం కాస్త సమయం తీసుకున్నారని, గతంలో కూడా మేము పట్టాలు ఇప్పిస్తాం అని రకరకాల రాజకీయ నాయకులు మీ దగ్గరకు వచ్చి రాజకీయాలు చేయడానికి వచ్చి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నిస్తే ఎవరు ఇవ్వవద్దని నేరుగా ఐటీడీఏ పీఓ ని కలవాలని అనేకసార్లు గిరిజనులకు తెలియజేశారు అని, ఇప్పుడు కూడా మధ్యలో ఎటువంటి బ్రోకర్లు లేకుండా నేరుగా ఎవరైతే పట్టాదారుడు, హక్కుదారుడు ఉన్నారో వారికి మాత్రమే ఇస్తున్నామని తెలియజేశారని వారు తెలిపారు. ఇప్పుడు కూడా ఎప్పుడో చట్టప్రకారంగా మంజూరు అయిన వాటి విషయంలో రాజకీయం చేయాలని చూశారని ఎవరికో పుట్టిన బిడ్డకు నేనే తండ్రిని అని చెప్పుకోవడానికి ప్రయత్నించారని కానీ తేదీలు, ఆధారాలతో సహా ఉన్నాయని ఎవరు ఎన్ని వేషాలు వేసిన నిజాన్ని మార్చలేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన నాయకులు సోడే శ్రీను, వగ్గెల వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట మండల అధ్యక్షులు సోందేం సుమన్ బాబు, నాయకులు కురసం బాబురావు, కనితి వెంకటేష్, స్థానం శివ, కొరస సహదేవుడు, కీసరి నాగేశ్వరరావు, తాటి లక్ష్మడు, కురసం రమేష్, కుంజ ప్రేమ్ కుమార్, సోడియం సీతారాములు, కొరస వెంకటేష్, రామకృష్ణ, ములకలపల్లి మండలం చౌటీగూడెం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

# యస్ఐ రాణా ప్రతాప్‌ను అభినందించిన దుద్దుకూరి సుమంత్

**జూలూరుపాడు, అక్టోబర్ 11(నవ భూమి ప్రతినిధి)** ఇటీవల వరంగల్ నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో ప్రోగ్రాం ఎబిలిటీ సబ్జెక్ట్ లో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బానోత్ రాణా ప్రతాప్ రాష్ట్ర స్థాయి లో బంగారు పతకాన్ని సాధించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. అనంతరం జిల్లా యస్ పి రోహిత్ రాజ్ అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దుద్దుకూరి సుమంత్ యస్ ఐ ని శాలువా తో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు పాల్గొన్నారు. అనంతరం కొత్త గూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ సమక్షంలో పాపకొల్లు శివాలయం దేవస్థానం ఛైర్మన్ కొదుమూరి కోటేశ్వర రావు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ నవీన్ రాథోడ్ తో కలిసి సన్మానించారు. తనను అభినందించిన వారికి యస్ ఐ కృతజ్ఞతలు తెలిపారు.





# పాల్వంచలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** దసరా సందర్బంగా నిర్వహించే శ్రీ దేవి నవరాత్రి మహొత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబురాల్లో చివరి రోజు గురువారం సద్దుల బతుకమ్మ సందర్బంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూ నగర్ రాతి చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ సంబరాలలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కొత్వాల మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటా చారి, కందుకూరి రాము, చింతా నాగరాజు, పైడిపల్లి మహేష్, మాలోత్ కోటి నాయక్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను మళ్లీ విధుల్లోకి తీసుకోండి

### రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పోదెం వీరయ్యకు వినతి

**చంద్రుగొండ అక్టోబర్ 11 నవభూమి:** అటవీ శాఖలో ఔట్సోర్సింగ్ 189 మంది ఉద్యోగస్తులను గత ప్రభుత్వం విధుల నుంచి తొలగించిందని, తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్ పోదేం వీరయ్యను శుక్రవారం భద్రాచలం క్యాంప్ కార్యాలయం నందు సమస్యలతో కూడిన వినతిని అటవీశాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా అటవీశాఖ ఔట్సోర్సింగ్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019లో అటవీ శాఖలో బడ్జెట్ లేదని 189 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను తొలగించడం జరిగిందని, మా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, మేము 15 సంవత్సరాల నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తూ, అటవీని, అటవీ సంపదను, వన్య ప్రాణులను కాపాడుతున్నామని, గత ప్రభుత్వ ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం 3100 కోట్లు రూపాయలు కాంపౌండ్ క్రింద నిధులు విడుదల చేసిన బడ్జెట్ లేదని సాకుతో మమ్మల్ని తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్ పోదేం వీరయ్య కు సమస్యలతో కూడిన వినతిని సమర్పించడం జరిగిందని, దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అటవీశాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యల వివరించి పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి మునీర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కుక్కముడి లక్ష్మీనారాయణ, కొత్తగూడెం, మణుగూరు బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్స్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



### వెళ్లిరా బతుకమ్మ మళ్లీ రా అంటూ

# సద్దుల బతుకమ్మకి వీడ్కోలు







**చర్ల అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పరిధిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో ఈ తొమ్మిది రోజులు ఆడపడుచులు అక్టోబర్ రెండో తారీఖున పెత్తర అమావాస్య రోజున మొదలైన ఎంగిలిపూల బతుకమ్మ రెండవ రోజు అటుకుల బతుకమ్మతో మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మతో నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మతో ఐదవ రోజు అట్ల బతుకమ్మతో ఆరవ రోజు అలిగిన బతుకమ్మతో ఏడవ రోజు యాపకాయల బతుకమ్మతో ఎనిమిదవ రోజు వెన్న ముద్ద బతుకమ్మతో 9వ రోజు సద్దుల బతుకమ్మతో ఆటపాటలతో అట్టహాసంగా బతుకమ్మ పండుగను పిల్లలు పెద్దలు మహిళలు ఊరంతా ఏకమై కలసికట్టుగా పూల జాతర జరుపుకుంటారు. తంగేడు పూలతో గునుగు పూలతో తామర పూలతో బంతిపూలతో టేకు పూలతో చామంతి పూలతో ఎంతో సంతోషంగా ఆటపాటలతో బతుకమ్మనీ వారి వారి ఇంట్లో నెలకొల్పుకొని ఒక ఆడబిడ్డగా తొమ్మిది రోజులు ఘనంగా పూజలు జరుపుకొని 9వ రోజు సద్దుల బతుకమ్మ రోజున మహిళలు ఉపవాసం ఉండి తీరక్క పువ్వులతో బతుకమ్మను పేర్చుకొని గంగ నిమజ్జనానికై తీసుకువెళ్తారు. పెత్తర అమావాస్యతో మొదలైన ఈ పండగ విజయదశమి రోజు అష్టమితో ముగుస్తుంది ముఖ్యంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో తొమ్మిది రోజులు ఆటపాటలతో సద్దుల బతుకమ్మ ఆఖరి బతుకమ్మగా నిమజ్జనానికి వెళ్తారు బతుకమ్మ వెళ్లి రా మళ్లీ రా అంటూ కన్నీళ్లు పెడుతూ మహిళలు ఒక ఆడబిడ్డ ఇంటి నుండి వెళ్లేటప్పుడు ఎలా సాగనంపుతారో అలా బతుకమ్మ వెళ్ళేటప్పుడు భాజా భజన్త్రీలతో నేల తాళాలతో కోలాహలంగా బతుకమ్మను సాగనంపుతారు. ఇలా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయం ప్రకారం ప్రతి ఇంట్లో బతుకమ్మ లాంటి ఆడబిడ్డ ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది చర్ల మండలంలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించుకుని చర్ల తాళి పేరు నదీ లో బతుకమ్మని నిమజ్జనం చేశారు. ముందుగా ప్రిపేర్ చేసుకున్న ప్రసాదాలు అందరికీ పంచుకొని బతుకమ్మకు కన్నీటి వీడ్కోలు చెప్పారు ప్రతి మహిళ తన మనసులో ఉన్న బాధను బతుకమ్మతో చెప్పుకుంటూ పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ సాగనంపుతారు. బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో చర్ల మండల మహిళలు ప్రజలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### చత్తీస్ఘడ్ నుండి చర్లకు

# భారీగా గుడుంబా సరఫరా

◆ ప్రాణాలు పోతున్న పట్టించుకోని అబ్కారీ శాఖ అధికారులు

**చర్ల అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గుడుంబా రహిత చర్లను నిర్మించుకుంటామంటున్న లింగాపురంపాడు గ్రామస్తులు యువకులు గత రాత్రి భారీగా గ్రామంలో సుమారు 50 లీటర్లు గుడుంబానీ పట్టుకొని గ్రామస్తులు పారబోశారు. గత కొంత కాలంగా చర్ల మండలంలో జోరుగా గుడుంబా వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా సాగుతుంది. కొన్ని గ్రామాలు మాత్రమే ఈ గుడుంబాని కట్టడి చేయగలిగాయి. కానీ ఈ మహమ్మారికి చాలామంది అమాయకులు బలైపోయి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చర్ల మండలంలో చోటుచేసుకున్నాయి. ఎక్కడో మారుమూల ప్రాంతమైన చతిస్గడ్ రాష్ట్రం పామేడ్ తగ్గడెం నుండి భారీగా గుడుంబా సరఫరా రోజు జరుగుతుంది. దీనిపై ఆప్కారి శాఖ అధికారులను నవభూమి ప్రతినిధి వివరణ కోరగా చాలావరకు ఏజెన్సీ ప్రాంతంలో కట్టడి చేస్తూనే ఉన్నాం, ఇంకా పుట్టగొడుగుల లాగా పుట్టుకు వస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఇంకా ఉన్నతమైన టెక్నాలజీని వాడుకొని పీడీ యాక్ట్ లాంటి పెద్దపెద్ద కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఏదేమైనా చర్ల మండలం కేంద్రంన్ని అడ్డాగా చేసుకొని గత ఏళ్ల తరబడి గుడుంబా గంజాయి వ్యాపారాలు సాగుతున్నాయి. ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారు అధికారులు. ఎన్ని వార్తలు రాసిన గాలి వానల చూసి చూడనట్టు ఎందుకు ఈ మౌనం ఆప్కారి శాఖ అధికారులలో మార్పు రాకపోవడం గుడుంబాని నియంత్రించకపోవడం అంతర్గతం ఏమిటో ప్రజలు అనుమానాలు లేవనెత్తుతున్నాయి. చర్ల మండలంలో సుమారు 26 పంచాయతీలకు ఉండగా సుమారు 20 పంచాయతీల మేర వీధికి రెండు బెల్టు షాపులు అందులోనే గుడుంబా పిలిస్తే పలుకుతున్న గుడుంబా ప్యాకెట్ అంతమయ్యేది ఎప్పుడు ఈ దందాకి కళ్యాణ్ వేసేది ఎవరు? పూర్తిస్థాయి కట్టడి ఎందుకు చేయలేకపోతున్నారు నిమ్మకు నీరెత్తినట్టుగా ఆప్కారి శాఖ అధికారులు ఎందుకు వ్యవహరిస్తున్నారు అని లింగాపురం గ్రామ ప్రజలు యువకులు ప్రశ్నిస్తున్నారు. మరి చూద్దాం ఇకనైనా ఇటువంటి సంఘటనలతో మార్పు వస్తుందేమో వేచి చూడాల్సిందే





## నేడు ఇందిరా డైరీకి శంకుస్థాపన చేయనున్న భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 12 :** ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఎదురుగా ఏర్పాటు చేయనున్న ఇందిరా డైరీకి నేడు శనివారం డిప్యూటీ సీఎం,ఆర్థిక,విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఉదయం 9 గంటలకు ఇందిరా డైరీ శంకుస్థాపన కార్యక్రమం లోభట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో కలిసి పాల్గొంటారని తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,క్లస్టర్ ఇన్చార్జులు తదితర నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సుధాకర్ రెడ్డి కోరారు.

## విజయదశమి శుభాకాంక్షలు

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 11:** విజయదశమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ తోపాటు ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు దసరా శు భాకాంక్షలు తెలిపారు. దసరా పండుగను మన సంస్కృతి, సంప్రదాయాల పరంగా అత్యంత ప్రత్యేకంగా భావిస్తారని దసరా పండుగ భారతీయ ఆచార వ్యవహారాల్లో మంచి పై చెడుపై విజయం సాధించిన చిరస్మరణీయ ఘట్టానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. చెడు పైన సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ధర్మానికి గెలుపు ప్రతి మనిషికి స్ఫూర్తి నింపుతుందన్నారు. ఈ దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ, శమి పూజ తో పాటు శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతన్నారు. పెద్దలకు సేవ చేయడం, వారి ఆశీర్వాదాలు పొందడం మన సంస్కృతి విలువలను గుర్తు చేస్తుందన్నారు. ఈ దసరా రోజున విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు కొత్త ఆశలతో, నూతన సంకల్పాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మండలంలో మల్లు నందిని పర్యటన



**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్11:** రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి,అమ్మా ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని శనివారం మండలంలో జరిగే వివిధ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.శనివారం ఎర్రుపాలెం మండలంలో వివిధ కార్యక్రమాలలో మండల మహిళా నాయకులతో కలిసి పాల్గొంటారని అన్నారు. సాయంత్రం 4 గంటలకు జమలాపురం శ్రీవెంకటేశ్వ ర స్వామి వారిని దర్శించుకుని దసరా ఉత్స వాలలో భాగంగా జరిగే ప్రత్యేక పూజలు, సాయంత్రం జరిగే శమీ పూజా కార్యక్రమాలలో పాల్గొనన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సుధాకర్ రెడ్డి కోరారు.

### ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్రపై

# అవగాహన కార్యక్రమం

◆ పాల్గొన్న ఎంపీ రఘురామరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని







**కొత్తగూడెం అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ యొక్క స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు, భవిష్యత్ ప్రణాళికలు వంటివి ప్రతి ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సింగరేణి అన్నీ ఏరియాలలో ఉద్యోగులకు ఉజ్వల సింగరేణి %-% ఉద్యోగుల పాత్ర పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయములో అవగాహన కార్యక్రమం అనంతరం విందు బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి డైరక్టర్ (ఈ అండ్ ఎం), (ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పి అండ్ పి) పా జి వేంకటేశ్వర రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముందుగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ సందేశాన్ని దృశ్య రూపంలో ఉద్యోగులందరికి ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి సింగరేణి ప్రధాన కార్యాలయములో అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు, అధికారులతో ముఖా ముఖి మాట్లాడారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశం కి వెలుగులు కురిపించిన సంస్థగా సింగరేణి కి 100 సంవత్సరాలకు పైగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, అలాంటి సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా అదే విధముగా ఎక్కువ మంది కార్మికులు ఉండేలా సంస్థని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఉపరితల గనుల వలె భూగర్భ గనులను కూడా లాభాలలోకి తీసుకురావటానికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని, సింగరేణి సంస్థ పురోభివృద్ధి, ఉజ్వల భవిషతుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని అన్నారు. ఈ సంధర్భముగా డైరక్టర్(పి అండ్ పి) పా జి వేంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ ఈ పోటీ ప్రపంచం లో నిలదొక్కు కోవాలంటే సింగరేణి సంస్థ తీసుకొనవలసిన భవిష్యత్ ప్రణాళికలు, సవాళ్ళు, ఉద్యోగుల బాధ్యత, తీసుకొనవల్సిన చర్యలు, దీనిపై ఉద్యోగులు పోషించవలసిన పాత్ర పై ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనేదే ఈ ఉజ్వల సింగరేణి %-% ఉద్యోగుల పాత్ర అవగాహన కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని ప్రైవేట్ సెక్టార్ కంపనీలతో పోల్చుకుంటే ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని కోరారు. ముఖ్యముగా భూ గర్భ గనులలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని తద్వారా ఉపరితల గనుల వలె భూగర్భ గనులను కూడా లాభాల బాటలోకి తీసుకురావచ్చని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి పై మాత్రమే ఆధారపడినది అని సంస్థ భవిష్యత్తులో కూడా మనుగడ సాధించాలంటే మనమందరం సమిష్టి కృషితో, నిబద్ధతతో పని చేయాలని, రాబోయే రోజులలో ఈ ఉజ్వల సింగరేణి సంస్థ కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, 2023-24 సంవత్సరంలో కంపనీ సాదించిన కంపనీ లక్ష్యం, 2024-25 ఆర్థిక సంవత్సరం లో కంపనీ లక్ష్యాలు, సెప్టెంబర్ నెల వరకు సాదించిన ఉత్పత్తి లక్ష్యం, ఉద్యోగుల హాజరు శాతం పెంచటం, ఓబి ఉత్పత్తి పెంచటం, భూగర్భ మరియు ఉపరితల గనులలో యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించటం, సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్ళు, కంపనీ లక్ష్యాలు సాదించటానికి ఉద్యోగులు చేయవలసిన విధుల గురించి దృశ్య రూపంలో వివరించారు.అనంతరం అందరికీ విందు బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, అడ్వైసర్ డి.శేషయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం(డబల్యూఎస్ అండ్ ఈఎం) ఫిట్జరాల్డ్ జేసురత్నం, జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎఫ్ అండ్ ఏ)ఎం.సుబ్బారావు, జిఎం(పర్సనల్) ఐఆర్పిఎం కవితా నాయుడు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) వెల్ఫర్ అండ్ ఆర్సి సామ్యూల్ సుధాకర్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజయదశమి వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలి

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** దసరా పండుగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లు జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఊరూ, వాడా, చిన్నా, పెద్దా తేడా లేకుండా తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలకు కోలాటాలు, నృత్యాలతో ఎంతో సందడి చేశారని అన్నారు. విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. జిల్లాలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని, అభివృద్ధిలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలని, అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు కలెక్టర్, ఎస్పీ లు పేర్కొన్నారు.






## కాంగ్రెస్ కార్యకర్తకు భరోసానిచ్చి మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

### మాజీ సర్పంచ్ గద్దల రమేష్

### వైద్యానికి మూడు వేల ఆర్థిక సహాయం





**పాల్వంచ అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో గాయ పడి, చికిత్స తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అంతే కాకుండా అతనికి తానున్నాననే భరోసా కల్పించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని దంతేలబోరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ చంటి ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై ప్రమాదవశాత్తు కాలుకి బలమైన దెబ్బ తగిలిన విషయం తెలుసుకున్న రమేష్, శుక్రవారం ఆయన ఇంటి వెళ్లి పరామర్శించి, మందుల నిమిత్తం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్త షేక్ చంటిని అధర్య పడొద్దని, అండగా తానుంటా నని ధైర్యం కల్పించారు. కాలుకు తగిలిన గాయం నయమయ్యేంతవరకు హాస్పటల్ కి అయ్యే ఖర్చు అంతా తానే భరిస్తానని వారికి హామీ ఇచ్చి, ధైర్యం కల్పించారు. చంటిది రెక్కఆడితే గాని డొక్కాడని పేద కుటుంబమని, జీవనోపాధి కోసం ఇటీవలే పనికి పెల్లి, వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై, కాలుకి బలమైన దెబ్బ తగిలిందన్న విషయం తెలిసి తనకు చాలా బాధ కలిగించిందని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా, పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని గద్దల రమేష్ అన్నారు.

## వనవాసీ కళ్యాణ పరిషత్‌కు బియ్యం వితరణ

**చర్ల అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రాదమిక సహకార సంఘం మాజీ అద్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ చుక్కబొట్ల ఆంజనేయులు నాలుగవ వర్దంతి సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం విద్యార్ధులకు క్వింటా బియ్యం వితరణగా అందచేసారు. ఆంజనేయులు సతీమణి చుక్కబొట్ల విజయలక్ష్మి ఈ వితరణను వనవాసీ కమిటి సభ్యులకు అందచేసారు. ఈ సందర్బంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వసతి గృహంలోని పేద విద్యార్ధుల ఆకలి తీర్చేందుకు అందచేస్తున్న వితరణ తమకు ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు. విద్యార్ధులు ఇటువంటి అవకాశాలను అందుపుచ్చుకొని జీవితం ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంతీయ మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, చర్ల నిలయ కమిటి ఉపాద్యాయుడు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్, మహిళా ప్రముఖ్ బందా స్వరూపా రాణి వితరణ అందించిన విజయలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆ కుటుంబంలో ఆరుగురు ఉపాధ్యాయులు

**పాల్వంచ, నవభూమి** ఇప్పటికే ఆ ఇంట్లో ముగ్గురు సోదరులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వారి వారసులలో మరో ముగ్గురు తాజా డీఎస్సీలో కొలువులు సాధించి శెభాష్ అనిపించుకున్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో.. కృషి, పట్టుదల తోడుగా అద్భుత విజయాలందుకున్న యువ సోదరులు గ్రామస్థుల అభినందనలు అందుకున్నారు. పాల్వంచ మండలం బొజ్యాతండాకు చెందిన నూనవత్ హరిసింగ్, మీరమ్మలకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. కుమారుల్లో రాంబాబు, శంకర్, భిక్షంలు జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తాజాగా వెల్లడైన డీఎస్సీ-2024 ఫలితాల్లో రాంబాబు కుమారుడు హరీశ్‌కుమార్‌తో పాటు ఆయన మిగతా ఇద్దరు అన్నల కుమారులూ ఉపాధ్యాయ కొలువులు సాధించారు. వీరిలో హరికిషన్ కుమారుడు సురేందర్, బాబు కుమారుడు నరేందర్‌లు ఉన్నారు. ఒకే నోటిఫికేషన్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు టీచర్ కొలువు సాధించటంతో వారి ఆనందానికి అవధుల్లేవు. విజేతలుగా నిలిచి నియామక పత్రాలు అందుకున్న ఆ ముగ్గురు యువకులను గ్రామస్థులు అభినందించారు. 'ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్న మా బాబాయిలనే స్ఫూర్తిగా తీసుకున్నాం. ఎలాంటి శిక్షణ లేకుండా, వారి మార్గ నిర్దేశనంలోనే కొలువులు సాధించడం ఆనందంగా ఉంది' అని వారన్నారు. వీరి మేనత్త సరోజ భర్త శ్రీనివాసరావు కూడా ప్రభుత్వ ఉద్యోగే కావడం కొసమెరుపు. తండ్రి బాటలో.. ప్రత్యేక విద్య కోటాలో..హరీశ్‌కుమార్ గత ఆరేళ్లుగా ప్రత్యేక విద్య విభాగంలో తాత్కాలిక పద్ధతిలో




బోధన కొనసాగించారు. గత డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే తన తండ్రి, ఇద్దరు బాబాయిల సూచనలతో, పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యారు. స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీ విభాగంలో జిల్లాలో 23వ ర్యాంకు సాధించారు. ఇటీవల హైదరాబాద్‌లో ఉన్నతాధికారుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఆరేళ్లుగా నిరీక్షించి.. విజేతగా నిలిచి..ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనేది నరేందర్ కల. ఈ కలను నెరవేర్చుకునేందుకు ఆయన ఆరేళ్లుగా నిరీక్షించారు. ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా పరీక్షకు సిద్ధమయ్యారు. ఎస్జీటీలో దివ్యాంగుల కోటాలో జిల్లాలో ఒకటో ర్యాంకు సాధించారు. తల్లిదండ్రులు బాబు, బాజు ప్రోత్సాహం, బాబాయిల స్ఫూర్తితో విజయం సాధించారు. త్వరలో కొలువులో చేరనున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని నరేందర్ చెప్పారు. ఆన్‌లైన్ శిక్షణ తీసుకుని..డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడటంతోనే సురేందర్ సన్నద్ధత ప్రారంభించారు. తల్లిదండ్రులు హరికిషన్, అనసూర్య ప్రోత్సాహంతో, ఉపాధ్యాయులైన బాబాయిల సలహాతో ఇంటి నుంచే ఆన్‌లైన్ శిక్షణ పొందారు. ఆ తర్వాత ప్రణాళికాబద్ధంగా.. రోజువారీగా ప్రత్యేక సమయం కేటాయించుకొని డీఎస్సీకి పట్టుదలతో సన్నద్ధమయ్యారు. ఎస్జీటీ పోస్టుల్లో జిల్లా స్థాయిలో 29వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు. మరో ఇద్దరు సోదరులతో కలిసి తానూ ఉపాధ్యాయ పోస్టు సాధించడంపై సురేందర్ సంతోషం వ్యక్తం చేశారు.

### విధులకు ఇద్దరు వైదిక

# ఉద్యోగుల గైర్హాజరు

**భద్రాచలం, నవభూమి** భద్రాచలం రామాలయ వైదిక ఉద్యోగులిద్దరు అధికారికంగా సెలవు తీసుకోకుండానే విధులకు గైర్హాజరైన ఘటన గురువారం బయటపడింది. రెండు రోజుల క్రితం వీరిద్దరూ వేర్వేరుగా సెలవు కోసం ప్రయత్నించి నప్పటికీ ఇక్కడి పరిస్థితుల ప్రకారం సెలవు మంజూరు కాలేదు. సెలవు మంజూరవుతుందో లేదో వేచిచూడకుండానే తాము అనుకున్న చోటుకు వెళ్లారు. ఈ వివాదం దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు చేరటంతో వీరిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక్కడ కాదని.. వేరేచోటుకు రామాలయంలో ఈనెల 4న ఆరంభమైన విజయదశమి ఉత్సవాలు శనివారం (ఈనెల 12) వరకు కొనసాగనున్నాయి. రోజూ రామాయణ పారాయణం జరుగుతోంది. కీలక సమయంలో వైదిక ఉద్యోగులపై పనిభారం పడకుండా తాత్కాలికంగా కొంతమంది సిబ్బందిని తీసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఇద్దరు సీనియర్ వైదిక పెద్దలు అధికారికంగా సెలవు తీసుకోకుండానే ఆంధ్రప్రదేశ్‌లోని మరో దేవస్థానంలో కొనసాగుతున్న పూజలకు వెళ్లి ప్రవచనాలు ఇచ్చారని సమాచారం. వీరి ప్రసంగాలను ప్రచార మాధ్యమాల్లో కొందరు అధికారులు వీక్షించి ఆరా తీయడంతో ఈ విషయం బయటపడింది. దసరా ఉత్సవాల తరుణంలో సెలవులు ఇవ్వటానికి వీల్లేదని దేవస్థానం నుంచి ఇటీవల సర్క్యులర్ జారీ అయ్యింది. ఈ పరిస్థితుల్లో ఇక్కడ ఉద్యోగుల సేవలు అవసరం ఉండటంతో సెలవు ఇవ్వటం కుదర్లేదు. తాను సెలవు కోసం కార్యాలయాన్ని సంప్రదించానని ఓ వైదిక పెద్ద 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇదే విషయంపై ఈఓ రమాదేవి మాట్లాడుతూ అధికారికంగా ఎవరికీ సెలవులు ఇవ్వలేదని, ఈ అంశంపై ఉన్నతాధికారుల సూచనల ప్రకారం నడుచుకుంటామని తెలిపారు.



## అమ్మవారి మండపంలో మహా అన్నదానం

### 3వేల మందికి అన్న వితరణ



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 11:** విజయదశమిని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఖమ్మం నగరం 16వ డివిజన్ దంసలాపురంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో కార్పొరేటర్లు అంజిరెడ్డి, మేడారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు అందుకుంటున్న అమ్మ వారికి పూజలలో భాగంగా గత తొమ్మిది రోజులుగా రోజుకో అవతారం ధరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రత్యేకంగా నిర్వహించిన కుంకుమ తదితర పూజలలో మహిళలతో పాటు చిన్నారులు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తి భావన చాటుకుంటున్నారు. మండపం వద్ద కోలాటం నృత్యాలు బతుకమ్మ పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను మండప కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో దాదాపు 3,000 మందికి అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆళ్ల అంజిరెడ్డి, మేడారు వెంకటేశ్వర్లు, ఆకుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సత్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలి

### ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య

**జూలూరుపాడు,అక్టోబర్ 11(నవభూమి ప్రతినిధి)** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇల్లందు మాజీ శాసనసభ్యులు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులను చేపట్టడంలో వెనుకబడిందని మాటలు తప్ప చేతలు లేవని విమర్శించారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు అట్టహాసంగా రెండు నెలల క్రితం రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లింక్ కెనాల్ లోకి చుక్క నీరు రాలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని పక్క గృహాలు, పెన్షన్ పెంపుదల, మహిళల కు 2500 రూపాయల స్కీం లను తక్షణమే అమలు చేయాలని కోరారు. మరీ ముఖ్యంగా జూలూరుపాడు మండలంలో రైతాంగం పత్తి పంటను ప్రధానంగా పండిస్తున్నారని,పంట విక్రయించేందుకు గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లా తో పాటు అనేక ప్రాంతాల నుంచి పత్తి విక్రయించేందుకు రైతులు వస్తుంటారని తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ తర్వాత అత్యధిక పత్తి కొనుగోలు జరుగుతుందని అన్నారు.శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా కార్య రూపం దాల్చలేదని తక్షణమే ఏర్పాటు చేసి కార్మికుల కు సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగయ్య,జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,సహాయ కార్యదర్శి నాయిని రాజు,జిల్లా నాయకులు కేచ్చల కల్పన, ఏదులాపురం గోపాల్ రావు, బానోత్ ధర్మ, మాచర్ల సత్యం,అమర్లపుడి రాము,గోకినపల్లి ప్రభాకర్,భాస్కర్,శంకర్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ప్రతికూల పరిస్థితుల్లోనూ

# సింగరేణికి లాభాలు

- వందేళ్ల ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడదాం
- సిఎండి బలరాం నాయక్






**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 11 :** ప్రతికూల పరిస్థితుల్లోనూ సింగరేణి లాభాల బాటలో పయనిస్తుందంటే అందుకు కార్మికుల సమిష్టి కృషి కారణమని సింగరేణి సిఎండి బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం రాత్రి కిష్టారం ఓసిలో కార్మికులతో జరిగిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సంస్థ వందేళ్ల ఉజ్వల భవిష్యత్తు తో వర్ధిల్లాలన్నారు. అందుకు కార్మికులంతా ఇప్పటిలాగే సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఉజ్వల సింగరేణి లో ఉద్యోగుల, కార్మికుల పాత్ర ఎంతో గొప్పది అన్నారు. సింగరేణి సంస్థ విస్తరణకు ప్రభుత్వ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. తద్వారా సంస్థ ఎదుర్కొంటున్న అవరోధాలను అధికమిస్తుందన్నారు.కార్మికుల సంఘటిత కృషి తో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. సింగరేణి లాభాల్లో ఉంటేనే కార్మికులకు సంక్షేమం ఫలాలు అందుతాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలకు, భూనిర్వాసితులకు అండగా ఉంటుంద న్నారు. ఇవన్నీ సాధించాలంటే కార్మికుల సమిష్టి కృషి తోనే సాధ్యపడుతుందన్నారు. ఉత్పత్తి సాధించేందుకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే ఇతర దేశాలలో బొగ్గు వినియోగం ఘనంగా తగ్గిందన్నారు. ప్రత్యామ్నాయ ఇందన వనరులైన సోలార్ పవర్, హైడ్రో పవర్, పంప్ డ్ స్టోరేజ్, బయోగ్యాస్, న్యూక్లిరైజేషన్ వినియోగం బాగా పెరిగిందన్నారు. ఇటువంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా సింగరేణి లాభాలు సాధించటం కార్మికుల ఘనత అన్నారు. సింగరేణి 2050 మెగా వాట్ల సోలార్ విద్యుత్ తయారు చేస్తోందన్నారు. 2500మెగా వాట్ల ఉత్పత్తికి పెంచబోతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అడిగిన 30 వేల మొక్కలు త్వరలోనే అందిస్తామన్నారు. కిష్టారంలో సి హెచ్ పి కాలుష్య నివారణకు, దెబ్బతిన్న ఇండ్లను పునర్నిర్మించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.సత్తుపల్లి ఏరియాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్నారు.జిఎం పోస్టు కార్యాలయం ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికంగా లారిలకు ఇస్తున్న బొగ్గు లోడింగ్‌ను పెంచే అంశం పరిశీలిస్తానన్నారు . కంపెనీ లాభాల వాటాను దీపావళి బోనస్ గా ప్రతి కార్మికుల అకౌంట్ లో గరిష్టంగా 3.2లక్షలు అందజేసినట్లు తెలిపారు. సీ.ఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంట్రాక్టు కార్మికులకు కూడా దీపావళి బోనస్ గా రూ. 5వేలు అందజేశామన్నారు. ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాను అన్నారు. కొత్త రైల్వే లైన్ల ప్రతిపాదనలు సిద్ధం చేశానన్నారు. ఆ పనులు వేగవంతం అవుతాయన్నారు. ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్ మాట్లాడుతూ ప్రభావిత ప్రాంత ప్రజలు కాలుష్య సమస్య తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. సుమారు 6 అడుగులు ఎత్తు ఉండే మొక్కలు 30 వేల వరకు కావలసి ఉంటుందన్నారు.బ్లాస్టింగ్ కారణంగా దెబ్బతిన్న కిష్టారం ఇండ్లను పునర్ నిర్మించాలన్నారు. స్థానికంగా సోలార్ పవర్ జనరేషన్ ప్లాంటును నెలకొల్పాలన్నారు. డి ఎం ఎఫ్ నిధులు రూ.20 కోట్లు విడుదల చేసి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్యే అడిగిన అంశాలపై స్పందిస్తూ తక్షణమే మంజూరు చేసేందుకు కృషి చేస్తామని సిఎండి బలరాం నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ సదానందం, జిఎం శాలెం రాజు, రాజకుమార్, పిఓ లు ప్రహ్లాద్, నరసింహారావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దోమ ఆనంద్, పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### సాగర్ కాలువలో పడి

# ముగ్గురి గల్లంతు

**ఖమ్మం:నవభూమి**గంజాయి కేసులో బెయిల్ కోసం వెళ్లిన ముగ్గురు యువకులు సాగర్ కాలువలో గల్లంతయిన ఘటన ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాపణకుంటకు చెందిన నలుగురు వ్యక్తులు ఖమ్మం సబ్ జైలులో ఉన్న చల్లా రాము బెయిల్ పని మీద నగరానికి వచ్చారు. అక్కడ పని పూర్తయిన వెంటనే తిరుగు ప్రయాణంలో జైలు పక్కనే ఉన్న సాగర్ కాలువలో ఈత కొట్టేందుకు వెళ్లారు. అయితే ఒకరికి ఈత రాకపోవడంతో అతను ఆటోలో ఒడ్డుపైనే ఉన్నాడు.చల్లా రమేశ్, ప్రసాద్, బండారి భరత్ అనే వ్యక్తులు నీటిలోకి దిగారు. అయితే చల్లా రమేశ్ కాస్త లోతైనా ప్రాంతానికి వెళ్లడంతో మునిగిపోబోయాడు. దీంతో మిగిలిన ఇద్దరూ అతణ్ని రక్షించేందుకు ప్రయత్నించారు. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండడంతో ముగ్గురూ కొట్టుకుపోయారు. అయితే ఆటోలో ఉన్న వ్యక్తి ప్రమాదం గురించి వెంటనే పోలీసులు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. అయితే గాలింపు చర్యల్లో భాగంగా బండారి భరత్ అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మిగతా ఇద్దరి కోసం పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే రాత్రి వేళ కావడంతో పనులు ముందుకు సాగడం లేదు.అయితే ప్రమాద నేపథ్యంలో బాపణకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ గ్రామానికి చెందిన ముగ్గురూ ఒకేసారి గల్లంతు కావడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెయిల్ కోసం వెళ్లి ఇలా ప్రాణాలు పోయే స్థితి వస్తుందని అనుకోలేదంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటివరకూ తమ కళ్లెదుటే ఉన్న కుటుంబసభ్యులు ఇక లేరన్న వార్త విని బాధిత కుటుంబాలు శోకసద్రంలో మునిగిపోతున్నారు. అయితే సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు తమ వారి కోసం ఖమ్మం నగరానికి చేరుకున్నారు.



# పాల్వంచ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు





**పాల్వంచ అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధి లోని శాస్త్రి రోడ్ లో గల శ్రీ రామాలయ భజన మందిర ప్రాంగణంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబురాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సంబురాలలో పాల్వంచ పరిసర ప్రాంతాల్లోని ఆడపడుచులు దాదాపు పదిహేను వందల మంది ఒకరిని మించి మరొకరు పోటీ పడి తమ బతుకమ్మలను అలంకరించి ఆడి పాడారు. పెద్దలు సైతం చిన్నపిల్లలు అయిన వాతావరణం ఇక్కడ కనిపించింది. పద్మశాలి సంఘం, మహిళా మణుల్లో ఉత్సాహన్ని మరింత పెంచే విధంగా బహుమతులను అందజేశారు. ఈ సంబురాలు ఆది నుంచి సాంస్కృతిక పాటలతో, నృత్యాలతో పట్టణం మారుమోగింది. ఈ సంబరాల నిర్వహణలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆడేపు రమాకాంత్, సెక్రటరీ దోమల కిషోర్, ముఖ్య సలహాదారులు గుండు రవికుమార్, చెన్నూరి నరసింహా రావు, దోమల ప్రవీణ్, పెగుడ శంకర్ బాబు, ఆడేపు నాగరాజు, మానుపురి ప్రభాకర్, దానం నరసింహ రావు, ఎర్రగుట సాంబశివరావు, పాసికంటి రాము, రెబ్బా అయ్యన్న నూరు ఉప్పలయ్య, గుంటుక రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామంలో పదిమందికి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు

**వుయ్యూరు శ్రీనివాసరావు, నవభూమి ప్రతినిధి.** ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 11: మండల పరిధిలోని రాజులదేవర పాడు గ్రామానికి చెందిన పదిమంది 2024 డిఎస్ లో ప్రభుత్వ ఉపాధ్యా యులుగా అర్హత సాధించారు.ప్రభుత్వ ఉపాధ్యాయులుగా వెన్నపూషా శ్రీనివాసరెడ్డి, వెన్నపూషా అప్పిరెడ్డి, వెన్నపూస మధుసూదన రెడ్డి,లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, వేమిరెడ్డి రాధారుక్మిణి, దుద్దుకూరు గోపీక్రిష్ణ, దుద్దుకూరు కృష్ణవేణి, పోద్దిల సాంబయ్య,పోద్దిల వెంకటనారాయణ,కోమిటి కోటీశ్వరరావు లు 2024 డిఎస్సీ ద్వారా అర్హతలు సాధించారు.ఒకేసారి ఒక చిన్న గ్రామానికి చెందిన పదిమందికి ఉపాధ్యా యులుగా ఉద్యోగం రావడంతో గ్రామస్తులు వారిని అభినందించారు.



# పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి కోసం ఎమ్మెల్యే వినతి



**గార్ల, నవభూమి, అక్టోబర్ 11:** గార్ల పాకాల ఏటి పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి రోడ్లు,భవనాల శాఖ నుండి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి, ఐపీఎస్ అధికారి వి.శేషాద్రికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ప్రభుత్వ ప్రతినిధులకు అందించిన వినతిపత్రం ప్రతులను శుక్రవారం గార్లలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ స్థానిక విలేఖరులకు అందించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో గార్ల మండలం పరిధిలోని రాం పురం, మద్ది వంచ గ్రామ పంచాయతీల ప్రజలతో పాటు మహబూబాబాద్, కురవి, డోర్నకల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించ లేక పడుతున్న ఇబ్బందులను వారి దృష్టి తీసుకెళ్లారు. దీంతో వారు సానుకూలంగా స్పందించి త్వరలో పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని హామీనిచ్చారని వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు.

# జెకె కాలనీ శరన్నవరాత్రి ఉత్సవాల అన్నదాన కార్యక్రమం

## పాల్గొన్న ఎమ్మెల్యే కోరం, సీనియర్ నాయకులు పులిగళ్ళ మాధవరావు

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 11 నవభూమి:** దసరా విజయదశమి సందర్భంగా జెకె కాలనీలో ప్రతి ఏడాది నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య తో పాటు, సీనియర్ నాయకులు పులిగళ్ళ మాధవరావు, చిట్టిబాబు, ఎంసీ నాగిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ ముందుగా ఇల్లందు నియోజక వర్గ ప్రజలకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా ఇల్లెందులో మైసూర్ను మరిపించే విధంగా జరుగుతున్నాయని, భక్తులు ఇల్లెందు ప్రాంతంలో స్వయంగా విరాళాలు ఇచ్చి కమిటీ వారిని ప్రోత్సహించి శ్రీ కనకదుర్గమ్మ వారికి పది రోజులపాటు విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. అమ్మ కృప వల్ల మళ్ళీ విజయదశమి వరకు అందరికీ మంచి జరగాలని ఆయన కోరుకున్నారు.



# గీతకార్మికుల రక్షణకోసమే కాటమయ్య రక్షణ కిట్లు

## రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరించాలి

## వనాల పెంపకానికి ప్రత్యామ్నాయం స్థలాలు కేటాయించాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## రూ.3.50లక్షల విలువచేసే కిట్లను గీతకార్మికులకు అందించిన ఎమ్మెల్యే





**కొత్తగూడెం అక్టోబర్ 11 నవభూమి ప్రతినిధి:** విధినిర్వహణలో గీతకార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేస్తోందని, ప్రతి కార్మికుడు కిట్ల పంపిణీని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. నియోజకవర్గ పరిధిలోని 25 మంది శిక్షణపూర్తిచేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన రూ.3.50లక్షల విలువచేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సొసియేటీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సయిజ్ శాఖా నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల భీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారన్నారు. తక్షణమే రద్దు చేసిన సొసైటీలను పునరుద్దరించాలని, సొసైటీలతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఎక్సయిజ్ శాఖకు సూచించారు. సింగరేణి ప్రాజెక్టులు, నీటి ప్రాజెక్టులతో చెట్లను కోల్పోతున్న కుటుంబాలకు, సోసియేటీలకు వనాల పెంపకానికి జీవో 560 ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాటమయ్య రక్షణ కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, బిసి సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య, నర్సింహారావు, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చక్ర రాజగోపుర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం

## పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె



**దమ్మపేట అక్టోబర్ 11 నవభూమి:** దమ్మపేట మండలం నాచారం గ్రామంలో జగదాంబ సమేత జయ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ చక్ర రాజగోపుర కలశ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు స్వామి వారి శేషవస్త్రాలతో ప్రజా ప్రతినిధులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపురం మీద శ్రీ చక్ర రాజగోపుర కలశ ప్రతిష్టను వారి చేతుల మీదుగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.